నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- వేములవాడ నియోజకవర్గంలో 3 పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పు
- కేంద్రాల ఏర్పాటుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష

కలెక్టరేట్, అక్టోబర్ 11 : పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ తర్వాత జిల్లాలో వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో 2 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ కలెక్టరేట్‌లో నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ 2 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ తర్వాత సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎటువంటి మార్పులు లేవని, మొత్తం 287 స్కూల్ కేంద్రాలు ఉన్నాయన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు నూతన పోలింగ్ కేంద్రాలు పెరిగాయని, అదే విధంగా 3 పోలింగ్ కేంద్రాల లొకేషన్ మారిందని, అటు వివరాలను రాజకీయ పార్టీలకు తెలియజేస్తామన్నారు. ఓటర్ జాబితా రూపకల్పనపై రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి సారించాలన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వేములవాడ, సిరిసిల్ల ఆర్డీవోలు రాజేశ్వర్, రమేశ్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి ఏ రమేశ్, బీజేపీ ప్రతినిధి రేగుల కనకయ్య, కాంగ్రెస్ ప్రతినిధి సంపత్, ఎంఐఎం ప్రతినిధి అహ్మద్ ఖాన్, బీఆర్ఎస్ ప్రతినిధులు రహీం, శంకర్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ గొడుగు శ్రీకాంత్, S/o. మల్లయ్య, R/o. నూకలమర్రి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన ఇల్లు H.No. 2-37/A, మరియు దీని యొక్క ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం: 139.00 చ.గజాలు, నూకలమర్రి గ్రామం, వేములవాడ మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికీ అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 11-10-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల. జి॥ రాజన్న సిరిసిల్ల.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కొనరావుపేట, అక్టోబర్ 11 : పురాతన ఆలయమైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మామిడిపల్లి గ్రామంలో దాతల సహకారంతో చిన్నన్న పెద్దన్న దేవాలయ పున నిర్మాణంలో భాగంగా ఆలయానికి 108 మెట్లు నిర్మాణానికి భూమిపూజ చేసి, పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడిపల్లి గ్రామస్తులు ఐక్యంగా ఉండి గ్రామంలోని ఆలయలను గ్రామస్తులు దాతల సహకారంతో అభివృద్ధి చేయడం అభినందనియమన్నారు. తప్పకుండా స్వామి వారి సేవా కార్యక్రమంలో తన వంతు భాగ స్వామ్యం ఉంటుందన్నారు. ఆలయ భూమితో పాటు సీసీ రోడ్డు నిర్మాణానికి సహకారం అందిస్తామని తెలిపారు. అంతకు ముందు గ్రామంలోని రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తక్కల్ల ఎల్లారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలి

రుద్రంగి: అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. దేవి శరన్నవరాత్రోత్సవల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి యూత్, భద్రకాళి సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మకు ఆది శ్రీనివాస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ఈ ఏడాది కూడా సంమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగాపండాలని మన స్ఫూర్తిగా దుర్గామాతను కోరుకున్నామన్నారు. అనంతరం యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, అభిలాశ్, గండి నారాయణ, ఇప్ప మహేశ్, లింగం, శ్రీనివాస్, మహేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

హన్మాజీపేటలో..

వేములవాడ రూరల్: హన్మాజీపేట గ్రామంలోని దుర్గాదేవిని ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ప్రభుత్వవిప్‌ను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

లింగన్నపేటలో..

గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేటలో వేద పండితులు రాధాకృష్ణ శర్మ నివాసంలో ఏర్పాటు చేసుకున్న అమ్మవారి పూజా కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయను రాధాకృష్ణ శర్మ సన్మానించి, ఆశీర్వదించారు. వేద పండితులు దేశపతి సుదర్శనశర్మ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి ఉన్నారు.

కొనరావుపేట: భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్

పోతుగల్ మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారం

ముస్తాబాద్, అక్టోబర్ 11 : మండలంలోని పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తలారి రాణి నర్సింలు, వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, డైరెక్టర్లుగా సుద్దాల రాజయ్య, క్యారం రాజు, మామిళ్ల శ్రీకాంత్, బద్దిపడిగే ప్రతాపరెడ్డి, నల్ల బుచ్చయ్య, రాగం కొమురయ్య, లకావత్ మున్న, సారగొండ రాములు, కదిరే సత్య గౌడ్, మారుపాక శంకర్, కుంభాల యాదగిరి గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఏఎంసీ పాలకవర్గాన్ని మార్కెట్ కమిటీ కార్యదర్శి హరినాథ్, మండల పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్‌రెడ్డి, పార్టీ శ్రేణులు కనమేని చక్రధర్ రెడ్డి, కొండం రాజిరెడ్డి, మిరియాలకార్ శ్రీనివాస్, గజ్జల రాజు, గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, కలకొండ కిషన్ రావు, ఆంజనేయరావు, అరుట్ల మహేశ్, ఆగుళ్ల రాజేశం, బాలసాని శ్రీనివాస్, కరుణాకర్, కర్ణాల అనిల్, నరేశ్, విజయ్, భాను, కొండల్ రెడ్డి, సిద్ధారెడ్డి, ఆంజనేయులు, బాల్ రెడ్డి శుభాకాంక్షాలు తెలిపి అభినందించారు. ఏఎంసీ సిబ్బంది ఇన్నారు.

ఆర్ఎస్ఎస్ పదసంచాలన్..

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 11: మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో పద సంచాలన్ నిర్వహించారు. శుక్రవారం అందుకు సంబంధించిన వివరాలను నిర్వాహకులు తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తొమ్మిది రోజుల పాటు విద్యార్థులు, యువకులకు శిక్షణ అందజేశారు. చివరి రోజు కిషన్‌దాస్‌పేట నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు పదసంచాలన్ నిర్వహించారు.

బాధితురాలికి సాయం..

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 11 : గొల్లపల్లికి చెందిన కే యశోద అనారోగ్యంతో కొంత కాలంగా బాధపడుతోంది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ఆకుల మురళి ఆమెను పరామర్శించి, సాయం చేశారు. శుక్రవారం తన వంతు సాయంగా రూ. 5 వేలు అందించారు.

ఇల్లంతకుంట: ముస్కానిపేటలో వర్షానికి పడి పోయిన వరి పంటను చూపుతున్న రైతు ఎల్లయ్య

అకాల వర్షానికి నేలకొరిగిన వరి పంట

ఇల్లంతకుంట/సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 11: తంగళ్లపల్లి మండల కేంద్రంతో పాటు దేశాయిపల్లెలో అకాల వర్షానికి వరి పంట నేలకొరిగింది. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన అంజయ్య రైతు రెండెకరాల పంట పూర్తిగా నేలకొరిగింది. దేశాయిపల్లెలో పలువురి రైతుల పంటలు నెలకొరిగాయని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చేతికి అందే దశలో వరి నేలకొరిగింది. మండలంలోని ముస్కానిపేట గ్రామానికి చెందన రైతు ఎల్లయ్యకు చెందిన 3 ఎకరాల వరి పూర్తిగా నేలకు ఒరిగింది.

డప్పుల పంపిణీ

డప్పులు అందజేస్తున్న కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్

కొనరావుపేట, అక్టోబర్ 11: రాజన్న సిరిసిల్ల కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ గ్రామంలోని మాదిగ సామాజిక వర్గానికి శుక్రవారం డప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్మందు ఇంకా ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు లంబరాజు, జిల్లా కార్యదర్శి తాళ్లపెల్లి ప్రభాకర్, ముత్యల శ్రీనివాస్, భాస్కర్, రాజయ్య, తిరుపతి, శోభన్, బాలయ్య, మనోహర్, లింగం, చిరంజీవి పాల్గొన్నారు.

బస్వాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 11 : తంగళ్లపల్లి మండలం బస్వాపూర్‌లో శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పుర్మాణి మల్లవ్వకు రూ. 60 వేలు, వంకాయల సుజాతకు రూ. 55 వేలు మంజూరవ్వగా, వారికి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తు శ్రీనివాస్ రెడ్డి, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, దువ్వాసి దేవరాజు, యాలల తిరుపతిరెడ్డి, ఎం వినోదు, వంకాయల నాగరాజు, ఎర్రోళ్ల లింగం, బీ రమేశ్, ఎం సత్తిరెడ్డి, వసంత ఉన్నారు.

వ్యభిచార నిర్వాహకుడి అరెస్ట్

వేములవాడ, అక్టోబర్ 11: వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న మల్లె రత్నయ్యను అరెస్టు చేసి రిమాండ్ తరలించామని పట్టణ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. పక్కా సమాచారం మేరకు.. వేములవాడ బస్ డిపో ప్రాంతంలో ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న రత్నయ్య నివాసంపై దాడి చేశామన్నారు. ఈ దాడిలో వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఒక మహిళతో రత్నయ్య తన నివాసంలో వ్యభిచారం నిర్వహిస్తూ పట్టుపడ్డాడని తెలిపారు. కండోం ప్యాకెట్లు, రూ. 2 వేల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. రత్నయ్య స్వస్థలం నెల్లూరు జిల్లా కాగా, వెస్ట్ బెంగాల్ నుంచి మహిళలను అక్కడికి రప్పించి అక్కడి నుంచి వేములవాడ తీసుకువచ్చి ఈ వ్యభిచార నిర్వహిస్తున్నట్లుగా విచారణలో తేలిందని తెలిపారు. సదరు మహిళను సఖీ సెంటర్‌కు తరలించి రత్నయ్యపై కేసు నమోదు చేసి, రిమాండ్ చేశామన్నారు. పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పిడియాక్ట్ అమలు చేసి, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

కొనరావుపేట, అక్టోబర్ 11: మహబుబ్‌నగర్ జిల్లా గద్వాల్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎండీ మునీర్ ఎంపిక కాగా, శుక్రవారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లంబరాజు, నాయకులు ఆర్థిక సాయం అందించి, క్రీడాదుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన మునీర్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, మహేశ్, శ్రీకాంత్, వినీత్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నియామకం

వేములవాడ, అక్టోబర్ 11 : బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా వేములవాడ పట్టణానికి చెందిన కొక్కుల ప్రసాద్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ నియామకం చేపట్టినట్లు వారు తెలిపారు. గ్రామ గ్రామానా బీసీలను చైతన్య పరుస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులకు కే ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రసాద్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న బీసీ సంఘం నాయకులు

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ బానోత్ వినోద్, S/o. జవహర్‌లాల్, R/o. బడితాండ, మానాల గ్రామం, రుద్రంగి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 1331 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 99/ఆP1/3, బడితాండ, H/o. మానాల రెవెన్యూ గ్రామం, రుద్రంగి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికీ అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 11-10-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల. జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ బొడ్డు రాజారాం, S/o. నర్సయ్య, R/o. అయ్యోరుపల్లి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన ఇల్లు H.No. 1-45, మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం: 427.60 చ.గజాలు, అయ్యోరుపల్లి, H/o. సంకేపల్లి రెవెన్యూ గ్రామం, వేములవాడ మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికీ అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 11-10-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల. జి॥ రాజన్న సిరిసిల్ల.

కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

కమనీయం.. శ్రీనివాసుడి కల్యాణం

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 11 : లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జిల్లా కేంద్రంలో వైభవోపేతంగా జరుగుతున్నా యి. దీనిలో భాగంగా శుక్రవారం ఆలయం లో హోమం, హంస వాహనంపై స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలు జరిగాయి. లక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణ వేడుకలను కనుల పండువలా నిర్వహించారు. పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కల్యాణ వేడుకలను తిలకించారు. ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

విజయదశమి ఉత్సవం

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 11 : సిరిసిల్ల టౌన్: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సిరిసిల్ల నగరం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో విజయదశమి ఉత్సవం, పథ సంచలన్ (రూట్ మార్చ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీ కల్యాణ మండపం నుంచి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ తీశారు. అనంతరం పద్మశాలీ కల్యాణ మండపంలో విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వంగ మురళీకృష్ణ హాజరు కాగా, విభాగ్ ప్రచార ప్రముఖ్ తడిగొప్పుల శంకరయ్య ప్రసంగం అందించారు. విజయదశమి వేడుకల విశిష్టతను వివరించారు. ఆర్ఎస్ఎస్ సిరిసిల్ల నగరశాఖ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శంకరయ్య

ఓటర్ నమోదు కేంద్రం ప్రారంభం

ముస్తాబాద్, అక్టోబర్ 11 : మండల కేంద్రంలో పట్టభద్రుల ఓటర్ నమోదు కేంద్రాన్ని డాక్టర్ చింతోజీ శంకర్, పోటీలో నిలబడుతున్న ప్రసన్న హరికృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పట్టభద్రులకు అందుబాటులో ఓటర్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. స్థానిక ఉపాధ్యాయులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

దసరా ఏర్పాట్ల పరిశీలన..

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 11 : తంగళ్లపల్లిలోని మానేరు నది ఒడ్డున లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో దసరా వేడుకలను భారీగా నిర్వహించనున్నారు. మహిషాసుర మర్థిని కటౌట్‌ను ఏర్పాటు చేసి, దహనం చేయనున్నారు. శుక్రవారం ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు ఎడ్మల శ్రీధర్‌రెడ్డి, సభ్యులు పరిశీలించారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

కోనరావుపేట, అక్టోబర్ 11 : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో పండగపూట విషాదం నెలకొంది. కొలనూరు గ్రామానికి చెందిన పునుగోటి మనోహర్ రావు (46) ఇంట్లోని నీళ్ల సంపులోకి తన సొంత నీళ్లట్యాంకర్ నుంచి చిన్న మోటర్ ద్వారా నీళ్లని పంపిస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టింది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స కోసం సిరిసిల్ల దవాఖానకు తరలించగా, అప్పటికే మనోహర్ మృతిచెందాడని వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య సుష్మ, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

నిన్నెట్ల మర్సిపోతనే అవ్వా..!

- సత్తవ్వకు కొడుకు ఫోన్
- 'నమస్తే' కథనానికి స్పందన

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 11: 'కష్ట పడి సాది పెద్ద జేసినవ్ నిన్నెట్ల మర్సిపోతనే అవ్వా' అంటూ ఇల్లిడిసి వెళ్లిన కొడుకు కోసం ఎదురు చూస్తున్న తల్లికి కొడుకు ఫోన్ చేసి మాట్లాడాడు. ఇటీవల 'నమస్తే తెలంగాణ'లో ఇంటికి రాబిడ్డా.. పేరిట మండల కేంద్రానికి చెందిన తాళ్ల సత్తవ్వ తన కొడుకు కోసం ఎదురు చూస్తున్న తీరుపై కథనం ప్రచురితమైన విషయం విధితమే.. పలు సోషల్ మీడియా వేదికలు, పత్రికా కథనాలను చూసిన సత్తవ్వ కొడుకు వెంకట్‌రెడ్డి స్పందించి శుక్రవారం తల్లికి ఫోన్ చేసి మాట్లాడాడినట్లు కాలనీవాసులు తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇంటికి రాలేకపోయానని, తప్పయితే తనను క్షమించాలని ఫోన్ చేసి మాట్లాడడంతో తల్లి సత్తవ్వ భావోద్వేగానికి లోనై కంట తడి పెట్టినట్లు తెలిపారు. ఆమెతో పాటు ఇరుగుపొరుగు వారితో తన తల్లిని బాగా చూసుకోవాలని రెండు, మూడు రోజుల్లో తాను వస్తున్నానని చెప్పినట్లు పేర్కొన్నారు.

హామీలు అమలు చేయాలి

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 11 : ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో నిర్లక్ష్యంతో నేతన్నలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజానికి వస్త్రాలు తయారు చేసి అందించి సమాజ విలువలను కాపాడేది పద్మశాలీ సామాజికవర్గమన్నారు. ప్రభుత్వం పట్టింపులేని వైఖరితో పండుగ పూట నేతన్నలు పస్తులున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ 365రోజులు ఉపాధి కల్పిస్తామని, ప్రతి కార్మికుడికి ఒక జత మరమగ్గాలు అందిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 11నెలలు కావస్తున్నా ఈ విషయంలో కనీస స్పందన లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, గత ప్రభుత్వం కల్పించిన పథకాలను తొలగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాలంలో దాదాపు 48 మంది నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. నేత కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి నేతన్నలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ నాయకులు కొక్కుల ప్రసాద్, రమేశ్, ఏనుగుల లింగయ్య, కాసర్ల అరుణ్, గడ్డమీది హేమంత్, తదితరులున్నారు.

మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నేతల పరామర్శ

ముస్తాబాద్, అక్టోబర్ 11: మండల నెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి తల్లి సత్తమ్మ శనివారం గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ జనగామ శరత్‌రావు, సీనియర్ నాయకులు వెన్నమనేని పూర్ణచందర్ రావు బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి, ఓదార్చారు. బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పరామర్శిస్తున్న మాజీ ఎంపీపీ శరత్‌రావు, నాయకులు

తంగళ్లపల్లిలో తపాలా వారోత్సవాలు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 11: తంగళ్లపల్లి మండల కేంద్రంలో తపాలా వారోత్సావాల్లో భాగంగా శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో తపాలా శాఖ, మహిళా సాధికారిత కేంద్రం సంయుక్తంగా డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు పొదుపు అలవాటు చేసుకోవాలన్నారు. తపాలా జీవిత బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ సిరిసిల్ల డివిజన్ ఇన్‌స్పెక్టర్ వేణు సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073